17 (343-351) – భాషకు సంబంధించిన అంశాలు (జాతీయ, ప్రాంతీయ)

18 (352-360) – అత్యవసర పరిస్థితులకు సంబంధించిన అంశాలు

19 (361-367) – నానావిధ అంశాలు
(రాష్ట్రపతికి గవర్నర్లకు కల్పించబడ్డ ప్రత్యేక వసతులు)

20 (368 ఆర్టికల్) – భారత రాజ్యాంగ సవరణకు సంబంధించిన అంశాలు

21 (369-392) – తాత్కాలిక వర్తింపులు

22 (393-395) – తొలగింపులు భారతరాజ్యాంగాన్ని హిందీలోకి తర్జుమా చేయుట మొదలైన అంశాలు.

## Schedules

I ⇒ భారతదేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, వాటిపేర్లు మరియు భూభాగములు
(రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణప్పుడు ఈ షెడ్యూల్‌లో మార్పుల్ని చేరుస్తారు)

II ⇒ దేశంలోని ఉన్నత పదవుల్లో అనగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, స్పీకర్, సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులు, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ మొదలైనవారి జీతభత్యాలు
(జీతభత్యాలను భారత పార్లమెంటు నిర్ణయిస్తుంది)

vyoma.net

III ⇒ ఉన్నత పదవుల్లోని వారి ప్రమాణ స్వీకారాలు
(పార్లమెంటు, శాసన సభ సభ్యులుగా పోటీ చేయువారి ప్రమాణాలను గురించి కూడా పేర్కొంటుంది)

IV ⇒ రాజ్యసభలో వివిధ రాష్ట్రాలకుగల ప్రాతినిధ్యం మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రాతినిధ్యం
(నూతన రాష్ట్రాల ఏర్పాటుకు షెడ్యూల్‌ను సవరించాలి)

V ⇒ షెడ్యూల్డ్ జాతులు, షెడ్యూల్డ్ తెగల ప్రజల పాలన కోసం, ప్రాంతాల పరిపాలన కోసం చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలు

**VI** ⇒ అస్సాం, త్రిపుర, మేఘాలయ, మిజోరాం రాష్ట్రాలలో షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తెగల అభ్యున్నతికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసే "Tribal development Councils". 2
(ప.బె. లోని డార్జిలింగ్ జిల్లా గూర్ఖాలకోసం ఏర్పాటుచేయనున్న ప్రత్యేక అభివృద్ధి మండలిని ఈ షెడ్యూల్‌లో చేర్చనున్నారు.)

**VII** ⇒ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీ జాబితా

| | 1950 | 2010 |
|---|---|---|
| 1. కేంద్ర జాబితా | 97 | 99 |
| 2. రాష్ట్ర జాబితా | 66 | 61 |
| 3. ఉమ్మడి జాబితా | 47 | 52 |

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

**VIII** ⇒ రాజ్యాంగంచే గుర్తించబడిన భాషలు.

* రాజ్యాంగం అమలునాటికి (1950) గుర్తించిన భాషలు '14'

అవి: అస్సామీ, బెంగాలీ, ఒరియా, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, పంజాబీ(గురుముఖి), కాశ్మీరీ, ఉర్దూ, హిందీ, సంస్కృతం.

vyoma .net

* 1967 - 21 వ సవరణ - సింధీ భాష (15వది)
* దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అధికార గుర్తింపు లేనప్పటికీ రాజ్యాంగంచే గుర్తించబడిన భాష "సింధీ".
* సింధీ భాషను పంజాబ్, హర్యానా, ఢిల్లీ, కాశ్మీరీలు మాట్లాడుతారు.
* 1992 - 71 వ సవరణ - కొంకణి (గోవా), మణిపురి (మణిపూర్), నేపాలీ (ప.బె. డార్జిలింగ్ జిల్లా)
* 2003 - 92 వ సవరణ - డోగ్రీ (J&K), సంతాలీ (జార్ఖండ్), మైథిలీ (బీహార్), బోడో (అస్సాం)

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

వంటివి ఈ షెడ్యూల్‌లో చేర్చారు.
(ప్రస్తుతం రాజ్యాంగం గుర్తించిన భాషల సంఖ్య '22')

**IX** ⇒ 1951 లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా ఈ షెడ్యూల్‌ను చేర్చారు. భూసంస్కరణాల చట్టాలను న్యాయసమీక్ష పరిధినుండి మినహాయిస్తూ ఈ షెడ్యూల్ చేర్చారు.

* దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన భూసంస్కరణల చట్టాన్ని దీనిలో చేర్చటం వల్ల ప్రస్తుత అంశాలసంఖ్య '284'.

* 76 వ రాజ్యాంగ సవరణ ద్వారా తమిళనాడులో రిజర్వేషన్ల శాతాన్ని 69% కు పెంచిన అంశాన్ని కూడా దీంట్లో చేర్చారు.

* 2007లో సుప్రీంకోర్టు తమిళనాడు రిజర్వేషన్లను దీంట్లో చేర్చటాన్ని ప్రస్తావిస్తూ 1973 తర్వాత ఈ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలను న్యాయసమీక్షకు గురిచేస్తామని చెప్పటం గమనార్హం.

X → పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం

* 1985లో రాజీవ్‌గాంధీ కాలంలో 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ షెడ్యూల్‌ను రాజ్యాంగంలో చేర్చారు.
* దేశంలోని రాజకీయ పార్టీలు రాజ్యాంగబద్ధమైనవి కావు అనగా అవి కేవలం చట్టబద్ధంగా ఎన్నికల కమీషన్ గుర్తింపు ద్వారా మనుగడకు ఏర్పడినవి.

vyoma.net

* భారత రాజ్యాంగం మొత్తంలో 'రాజకీయ పార్టీ' అనే పదాన్ని ఈ షెడ్యూల్‌లో మాత్రమే చూడవచ్చు.
* ఒక పార్టీ గుర్తుపై గెలుపొందిన ప్రజాప్రతినిధులు పార్టీలు మారటాన్ని నిరోధిస్తూ ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు.
* ఒక పార్టీ తరఫున గెలుపొందిన ప్రజాప్రతినిధులు పార్టీలు మారినప్పుడు తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోతారు.

పార్టీ ఫిరాయింపు వర్తించే సందర్భాలు:

- MLA or MP పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పుడు;
- ఇతర పార్టీలలో చేరినప్పుడు;
- పార్టీ ఆజ్ఞను ధిక్కరించి (విప్) నప్పుడు సభ్యత్వం రద్దగును.
- నియామక సభ్యులు 6 నెలల తర్వాత ఏదైనా పార్టీలో చేరినచో తమ ప్రాతినిధ్యం కోల్పోతారు.
- స్వతంత్ర అభ్యర్థులు ఇతర పార్టీల్లో చేరినప్పుడు;
- ఒకపార్టీ నుండి బహిష్కరించబడిన వ్యక్తులు ఇతర పార్టీల్లో చేరినప్పుడు ప్రాతినిధ్యం కోల్పోతారు.

## పార్టీ ఫిరాయింపు వర్తించని సందర్భాలు:

- ప్రజాప్రతినిధులను రాజకీయ పార్టీలు బహిష్కరించినప్పుడు
- ఒక పార్టీకి చెందిన 2/3 వంతుమంది ప్రజాప్రతినిధిలో ఇతర పార్టీలో విలీనం అయినప్పుడు; 26
- ఒక రాజకీయ పార్టీలో చీలిక సంభవించినప్పుడు 2/3 వంతు మంది కానీ అంతకంటే ఎక్కువగానీ ఇతర పార్టీల్లో విలీనం అయినప్పుడు; మాతృ సంస్థలో మిగిలిన సభ్యుల సంఖ్య ఎంత ఉన్నప్పటికీ వారికి ఈ చట్టం వర్తించదు.
- నియామక సభ్యులు 6 నెలల్లోగా ఏదైనా పార్టీలో చేరినప్పుడు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

* ~~1991లో~~ 2003 లో 91 వ రాజ్యాంగ సవరణ ద్వారా గతంలో 1/3 వంతుమంది సభ్యులు చీలిపోయినప్పుడు ఈ చట్టం వర్తించకుండేది. దానిని మారుస్తూ 2/3 వంతు సభ్యులు ఇతరపార్టీల్లో విలీనమైనప్పుడు మాత్రమే ఈ చట్టం వర్తించకుండా సవరణ చేశారు.

vyoma.net

XI ⟹ 1992 లో పి.వి. నరసింహారావు కాలంలో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని చేర్చారు.

* పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.
* 29 పాలనా అంశాలపై పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాలను బదిలీ చేయటం.

XII ⟹ 1992 లో పి.వి. నరసింహారావు కాలంలో 74వ రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని రాజ్యాంగంలో చేర్చారు.

* పట్టణ, నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.
* ఈ సంస్థలకు 18 అంశాలపై అధికారాల బదిలీ.

** భారత సమాఖ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశాలపై మాత్రమే న్యాయవ్యవస్థ న్యాయసమీక్ష చేస్తుంది.

** భారత రాష్ట్రపతి ప్రతి 10 సం.లకొకసారి V, VI షెడ్యూళ్ళ క్షేత్ర అమలు తీరుపై ఒక ప్రత్యేక కమీషనను ఏర్పరచవచ్చును.

## రాజ్యాంగ ప్రవేశిక

→ 'రాజ్యాంగ ప్రవేశిక' భావనను అమెరికానుండి గ్రహించారు.

→ డిసెంబర్ 13, 1946న నెహ్రూ రాజ్యాంగ పరిషత్ లో లక్ష్యాలు, ఆశయాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

→ జనవరి 22, 1947 న రాజ్యాంగ పరిషత్ దీని ఆమోదించినది.

→ నెహ్రూ లక్ష్యాలు, ఆశయాల తీర్మానాన్ని "మనం అనగా రాజ్యాంగ పరిషత్ భారత ప్రజలకు చేసిన పవిత్ర ప్రతిజ్ఞ" గా వర్ణించారు.

→ K.M. మున్షీ "భారత జాతి జాతకచక్రం"గా వర్ణించారు.

→ నెహ్రూ తీర్మానం ఆధారంగా రాజ్యాంగ ప్రవేశికను రూపొందించారు.

→ రాజ్యాంగ ప్రవేశిక పై అభిప్రాయాలు:

* "భారతరాజ్యాంగ సారాంశం" — మదేల్కర్

vyoma.net

* "ప్రవేశిక భారతరాజ్యాంగానికి ఆత్మ వంటిది" — ఠాకూర్ దాస్ భార్గవ

* "భారత ప్రజలు ఎంతోకాలంగా కన్న కలల సాకారమే రాజ్యాంగ ప్రవేశిక"
—అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

* "భారత రాజ్యాంగానికి ప్రధాన మూలాధారం రాజ్యాంగ పీఠిక"
— ఎర్నెస్ట్ బార్కర్

* "ప్రవేశికను పీఠిక, ప్రస్తావన, ప్రారంభం, అవతారిక, ఉపోద్ఘాతం అను పేర్లతో కూడా పిలుస్తారు."